keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
సోమవారం 23, జనవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# ఖమ్మం నగరం
# రాష్ట్రానికే ఆదర్శం

- 75ఏళ్లలో జరగని అభివృద్ధి ఎడేళ్లలో జరిగింది
- నాడు కనీస సౌకర్యాలు లేని ఖమ్మం.. నేడు కార్పొరేషన్లుకు రోల్ మోడల్
- కేసీఆర్, కేటీఆర్ సహకారంతోనే అభివృద్ధి..
- రూ.2.28కోట్లతో సెంట్రల్ డివైడర్, లైటింగ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

**ఖమ్మం నగరంలో** ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యావత్ రాష్ట్రానికే ఆదర్శమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 58వ డివిజన్ రాపర్తి నగర్ సెంటర్ నుండి టీఎన్జీఓస్ కాలని వరకు రూ. 2.28 కోట్లతో నిర్మించిన సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అత్యంత దారుణమైన దుస్థితిలో సరైన రోడ్లు లేక, త్రాగునీరు రాక ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధభరితంగా ఉండేదన్నారు. మిగతా 2లో..





# ఏఈఈ పరీక్ష ప్రశాంతం..

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ వీపీ.గౌతమ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదివారం నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్, రెజోనెన్స్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలను మిగతా 2లో..



## ఉపాధి హామీ పనులు కల్పించాలి..

- వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

వివరాలు 4లో..



## ఉద్యోగుల కుటుంబాలను వేరు చేసే జీవో 317 సవరించాలి..

5లో



3లో

## తాతా నిఖిల్‌కు మంత్రి పువ్వాడ నివాళులు..

కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి..

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- జిల్లా సోషల్ మీడియా సమావేశంలో పువ్వాళ్ల దుర్గా ప్రసాద్..

వివరాలు 5లో..



# ఖమ్మం నగరం

# రాష్ట్రానికే ఆదర్శం



(మొదటిపేజీ తరువాయి..)

సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. తాను ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తన వంటి కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపలని దృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ గారు నేతృత్వంలో, పురపాలక మంత్రి కేటిఆర్ గారి సహకారంతో నేడు ఖమ్మం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు వాటర్ ట్యాంకులు గల గల అంటూ తిరుగుతానే ఉండేవి.. ఇప్పుడు ఉన్నాయా.. ఎక్కడైనా కనిపించాయా చెప్పాలన్నారు. "నగరంలో వేసవిలో అసలు కరెంట్ ఉండేదే కాదు. కానీ ఇప్పుడు రెప్పపాటున కరెంట్ పోతుందా. అపార్ట్మెంట్‌లలో ఎప్పుడు జనరేటర్లు నడుస్తానే ఉండేవి. ప్రతి ఇంట్లో ఇన్వెర్టర్లు నడుస్తానే ఉండేవి. గత ప్రభుత్వాలు పరిశ్రమలకు పవర్ హాలిడే ఇచ్చేవారు. ఇప్పుడు అవన్నీ ఉన్నాయా గమనించాలన్నారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేది.. ఇపుడు ఎక్కడ అయిన ఏ రోడ్లు చూసినా విశాలంగా ఉన్నాయి. రోడ్లు విస్తరించాం, ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు బల్లెపల్లి, కాల్వఒడ్డు వైకుంఠ ధామంల ముందు సెల్ఫీలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఖమ్మం ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు, అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, తాగునీరు ఇలా అనేకం వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం, అభివృద్ధి కోసం రూ. 1800 కోట్ల నిధులు ఇచ్చిందన్నారు. నగరంలో అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్ లు, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్ లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరుకొరకు ఓవర్ హెడ్ టాంక్ లు, అన్ని జంక్షన్ లలో కూడళ్లు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా చిన్న సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించి పరిష్కరించుకుంటున్నమని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈ రంగారావు, నాయకులు ఊట్కూరి రవికాంత్, మహేష్, శ్రీనివాస రావు, నాగమణి, మాధవి, సోమయ్య, విశ్వనాథ చారి, పైడిపల్లి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



## ఏఈఈ పరీక్ష ప్రశాంతం..

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటుచేసినట్లు, పరీక్షలకు 6,664 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్ లో జరిగినట్లు, ఉదయం సెషన్ కి 5,194 మంది (77.94శాతం) హాజరుకాగా, మధ్యాహ్నం సెషన్ కి 5166 మంది (77.52శాతం) మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, చీఫ్ సూపరింటెండెంట్లు రమేష్, ప్రసన్న రావు, లైజనింగ్ అధికారులు శ్రీనివాసరావు, రవిబాబు, సహాయ లైజనింగ్ అధికారులు కరుణ, కృష్ణ తదితరులు ఉన్నారు.

# భారత దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రం

## 50శాతం ప్రజలకు కనీస అవసరాలు తీరడం లేదు

(వైరా-కెరటం న్యూస్) :

భారతదేశంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలు పెరిగి 50శాతం ప్రజలకు కనీస అవసరాలు తీరడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో బోడపట్ల రవీంద్ర్ అధ్యక్షతన జరిగిన లెనిన్ 99 వర్థంతి సభలో రాంబాబు, రమేష్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం ప్రపంచ వ్యాప్తంగా విస్తృతం అవుతుందని అనేక బాహుళ జాతి కంపెనీలు వేలాది మంది ఉద్యోగులు ను విధులు నుంచి తొలిగించే ప్రయత్నాలు తీవ్రతరం చేశాయని , కారుచౌకగా శ్రమ లభించే దేశాలకు పెట్టుబడులు ఎగుమతి చేసి సంక్షోభం అధిగమించే ప్రయత్నం జరుగుతోంది అని అన్నారు మనదేశంలో సరళీకరణ ప్రైవేటీకరణ విధానాలు వల్లన ప్రజల సంపద కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్ళింది అన్నారు. ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో ఏభై శాతం ప్రజలకు మూడు శాతం సంపద లో వాటా వస్తే, ఒక్క శాతం కార్పొరేట్ లకు నల్లబై శాతం సంపద పొందరాని తీవ్ర ఆర్థిక వ్యత్యాసాలు మరింత సంక్షోభం కు దారి తీస్తుంది అని అన్నారు, సరళీకరణ విధానాలు ప్రభావం తీవ్ర మార్పులకు సమాజం ను గురిచేస్తుంది అని వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తుల చొరబాటు అడ్డుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత, చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు సినీయర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రం, పారుపల్లి కృష్ణారావు, కురగుంట్ల శ్రీనివాసరావు, ఎస్ కె జామాల్, మందడుపు రామారావు,గొల్లపూడి ప్రకాశరావు, సంక్రాంతి నర్సయ్య, అనుమోలు రామారావు, హరి వెంకటేశ్వరరావు,పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరిసింహారావు, ఆదిలక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు





## కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు..

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

తెలంగాణ రాష్ట్ర 33జిల్లాల పద్మశాలి అధ్యక్షులు , కార్యదర్శుల సమావేశం గ్రాండ్ గాయత్రి హెూటల్ నందు జరగబోవు సందర్భంగా లకారం ట్యాంక్ బండ్ల పై ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు కొనియాడారు . ఈ కార్యక్రములో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్థపు మురళి, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు , గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు , పెందెం జనార్దన్ , రచ్చ శ్రీనివాస్ , బండారు శ్రీను ,%జూ%. కొండల్

# తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎస్ఎస్ గ్రూప్ అధినేత ఏలూరి రాము





(ఖమ్మం-కెరటం న్యూస్) :

తెలంగాణ స్టేట్ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెట రీగా ఎస్ఎస్ గ్రూప్ రియల్ ఎస్టేట్ అధినేత ఏలూరి రాము ను నియమిస్తూ నియమక పత్రని అందజేశారు . ఈ సందర్భంగా నియా మక పత్రం అందుకున్న ఏలూరి రాము మాట్లాడుతూ గతం లో తెలంగాణ స్టేట్ రియల్టర్స్ అసోసియేషన్ ముదిగొండ మండల అధ్యక్షుడుగా ఉన్నాని, ప్రస్తుతం తను మామిల్లగూడెం ప్రాంతంలో నివాసము ఉంటున్నాను అని తెలియ జేసి యూనియన్ విషయంలో ఏ టైం అయినా అందు బాటు లో ఉంటాను అని తెలిపారు . తన పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . శక్తి వంచన లేకుండా రియల్టర్స్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా రియల్టర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నం వీరప్రసాద రావు , జిల్లా రియల్టర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాటేపల్లి జనార్ధన్ రావు , జిల్లా రియాల్టర్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు తుప్పతీ శ్రీనివాసరావు , జిల్లా కమిటీ సభ్యులు పాశం నరేష్ , రూరల్ మండలం అధ్యక్షులు బిల్లా సతీష్ బాబు , ఖమ్మం నగర రియల్టర్ అసోసియేషన్ సభ్యులు ఉస్మాన్ , ఖురేషి పాషా తదితరులు పాల్గొని ఏలూరు రాము కు శుభాకాంక్షలు తెలియజేశారు .

# తాతా నిఖిల్‌కు మంత్రి పువ్వాడ నివాళులు









(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. తిరుమలయిపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసంకు వెళ్లి వారి కుటుంబాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఎమ్మెల్సీ తాతా మధు, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ నాగండ్ల కోటి, తాతా వెంకట కృష్ణయ్య, వెంకట అప్పారావు తదితరులు ఉన్నారు.

### నిఖిల్‌కు జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు నివాళులు

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) : బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు %ď% ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. ఈ మేరకు తిరుమలయిపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివసంకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

**ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాళులు..:** బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడు తాతా నిఖిల్ మృతి చెందారు. ఈ మేరకు తిరుమలయిపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని వారి నివాసంకు వెళ్లి వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు బందు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నిఖిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంట తాతా వెంకట కృష్ణయ్య, తాతా రవీందర్, టీవీ బాబు, ముత్యాల వెంకట అప్పారావు, కాటేపల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్ నాయకులు మల్లాది వాసు, గుర్రం రామారావు, చుంచు విజయ్ పరామర్శ..

(వనం నాగయ్య-కెరటం న్యూస్) : బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోదరుడు తాత విశ్వేశ్వరరావు కుమారుడు తాత నిఖిల్ మృతి చెందారు. ఈరోజు వారి చిత్రపటానికి బిఆర్ఎస్ మధిర నాయకులు వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు, దెందుకూరు బిఆర్ఎస్ నాయకులు గుర్రం రామారావు రైతు బందు జిల్లా సభ్యులు చుంచు విజయ్ నివాళులర్పించారు.







## మనసున్న మారాజు.. మంత్రి వర్యులు పువ్వాడ అజయ్

- **ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ సక్సెస్**
- **వైస్ ఛైర్మన్‌గా ముస్లిం మైనార్టీకి కేటాయింపు పట్ల హర్షం**
- **మున్నేరుపై తీగల వంతెన మంజూరు ఘనత మంత్రి పువ్వాడదే..**

(ఖమ్మం-కెరటం న్యూస్) :

బీఆర్ఎస్ ముస్లీం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దిన్, నగర మైనార్టీ అధ్యక్షులు శంషుద్దీన్ పార్టీ మైనార్టీల అధ్వర్యంలో మంత్రీ వర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారికి ఘన సత్కారం. నలుగు రు సీఎంలతో, చరిత్రలో నిలిచిపోయే విధంగా ఖమ్మం ఖిల్లా ఉద్యమాల గుమ్మాన బిఆర్ఎస్ బహిరంగసభ విజయ వంతం, మరియు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం ప్రకారం బహిరంగసభ ఏర్పాట్లలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలు, సూచనలు, సలహాలతో అందరినీ సమన్వయ పరుస్తూ, బహిరంగ సభను విజయవంతం చేసిన మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారినీ ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బారాసా ముస్లీం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నేతలు మంత్రి పువ్వాడ అజయ్ గారికీ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తాజుద్దీన్ మాట్లాడుతూ... మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారు సభను సక్సెస్ చేయడంలో అహర్నిశలు కృషిచేశారని, అదేవిధంగా ముస్లిం మైనార్టీలకు ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పదవిని కేటాయించడం పట్ల ముస్లిం మైనార్టీలు హర్షిస్తున్నారని, ఖమ్మంను అభివృద్ధి గుమ్మంగా తీర్చిదిద్దుతున్న మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారు మున్నేరు పై తీగల వంతెనకు 180కోట్ల రూపాయలను మంజూరు చేయించిన మనసున్న మహారాజు.. మారాజు మామంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారేనని ఆయన అన్నారు..ఇలాంటి యువమంత్రి వర్యులు డెడికేషన్ తో పనిచేస్తూ ప్రజలకు చేరువలో ఉంటూ.. నేనున్నాననే భరోసాని ఇస్తున్న ఏకైక మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షాధీఖానా ఛైర్మెన్ మజీద్, డైరెక్టర్లు అబ్దుల్ ముజాహిద్, సలీమ్,ప్రచార కార్యదర్శి షకీనా మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ జానిచిచా,ఫరీద్ ఖాదిరి,అబ్దుల్ హకీమ్ జహూర్, మున్నా,అన్వర్, తాజుద్దీన్, ఆసిఫ్, షరీఫ్, ఇమామ్ పాషా, రహీమ్, ఉస్మాన్, సోహైల్, గౌస్, ఖాజా, షాను, తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ ఆశయ సాధనకు ఉద్యమించాలి

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వంగూరి ఆనందరావు మాదిగ

(నేలకొండపల్లి-కెరటం న్యూస్) :

ఎమ్మార్పీఎస్ నాయకులు అమరజీవి పగిడికత్తుల రామకృష్ణ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మహాజన సోషలిస్టు పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక నేలకొండపల్లి పట్టణంలో రామకృష్ణ ప్రథమ వర్ధంతి సభ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రామకృష్ణ ఆశయ సాధనకు ఉద్యమించడం అంటే ఎస్సీ వర్గీకరణను సాధించడమేమన్నారు. ఎమ్మార్పీఎస్ లో పనిచేయడమంటే పూలే అంబేద్కర్ పెరియార్ చూపిన బాటలో సమాజంలోని సమస్త అణగారిన వర్గాల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని మానవీయ కోణంలో ఆవిష్కరించడం వల్లే దేశంలో ఏ సామాజిక ఉద్యమం కూడా 30 ఏళ్లకు పైగా కొనసాగనంతగా నేడు ఎంఆర్పిఎస్ సుదీర్ఘంగా ముందుకు సాగుతుందన్నారు. రానున్న కాలంలో ఎస్సీ వర్గీకరణ చట్టం సాధించడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారం కూడా చేపట్టి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, టిఆర్ఎస్కెవి రాష్ట్ర కార్యదర్శి కాసాని నాగేశ్వరరావు, బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెదపాక వెంకటేశ్వర్లు, ఎంఎస్పి జిల్లా నాయకులు పగిడికత్తుల వీదయ్య మాదిగ, సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు కొండా కనక ప్రసాద్, బొల్లికొండ వెంకట్ నారాయణ, పి వెంకటేష్, పి బంగారు, తోళ్ల సురేష్, మాదాసు ఆదాం, పి రాంబాబు, బొజ్జ వెంకన్న, పీ రమేష్, శ్రీకాంత్, సుదర్శన్, సైదులు, సాలయ్య, కిరణ్, శ్రీను, రామదాసు పాల్గొన్నారు.



## దళిత బంధు నిధుల విడుదలకు
# 25న కలక్టరేట్ ఎదుట మహాధర్నా
### - కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు..



(ఖమ్మం-కెరటం న్యూస్) :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులకు దక్కకుండా కాగితాల్లోనే నిధులు కేటాయించబడ్డాయి కానీ అవి విడుదల కావడం లేదని ఫలితంగా అర్హులందరూ ఎమ్మెల్యేలు పైరవీకారుల చుట్టూ తిరుగుతున్నారని, ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించి రాజకీయ జోక్యం లేకుండా దళిత బంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 బుధవారం న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని కెవిపిఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. లిఆదివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు కు 17,700 కోట్ల రూపాయలు కేటాయించి పది నెలలు గడుస్తున్నా పది పైసలు కూడా విడుదల చేయకుండా దళితులను మోసగించిందని వారు విమర్శించారు. దళిత బంధు పథకం కోసం లబ్ధిదారులు ఆన్లైన్ ఆఫ్ లైన్ లు ఏది తెలియక ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసులు పైరవీకారుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తొలుత ప్రకటించినట్టుగా నియోజకవర్గానికి 1500 మందికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 1500 నుండి 500 కు,500 నుండి 200 కు లబ్ధిదారుల సంఖ్యను తగ్గించిందని, దీనివల్ల ఆయా నియోజకవర్గాలలో అర్హులైన లబ్ధిదారులు దళిత బందుకు నోచుకోవటం లేదన్నారు. దళిత బందులో రాజకీయ జోక్యం విడనాడి అధికారుల ద్వారా అమలు చేయాలన్నారు. దళిత బంధు ఎమ్మెల్యేల అనుయాయులకు, బంధువుల ఫలహార పథకంగా మారిందని రాజకీయాలకతీతంగా గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏటా 5000 కుటుంబాలకి దళిత బంధు వర్తింప చేయగలిగితే ఐదేళ్లలో నియోజకవర్గంలో అర్హులైన దళిత కుటుంబాలన్నింటికీ ఇవ్వవచ్చన్నారు. ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి దళిత బంధుకు నిధులు కేటాయించి సకాలంలో విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఖమ్మం, కామారెడ్డి, నాగర్ కర్నూల్, సూర్యాపేట జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న మండలాలకు సత్వరమే నిధులు విడుదల చేయాలన్నారు. దళిత బంధు పథకం ఆమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి పథకం అమలు చేయాలన్నారు తక్షణమే నిధులు విడుదల చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 25 న జరిగే ధర్నాలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము శ్రీను, బొట్ల సాగర్, పాపిట్ల సత్యనారాయణ, ఎస్.కె. సైదులు, కుక్కల సైదులు, గుర్రం ఉపేందర్, నకరికంటి చిరంజీవి, ఆరేంపుల ఉప్పలయ్య, పంది నాగరాజు, చెరుకుపల్లి వీరభద్రం, కిరణ్, పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు కల్పించాలి
### - వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

(చింతకాని-కెరటం న్యూస్) :

పనులు లేక సుదూర ప్రాంతాలకు వెళుతున్న వ్యవసాయ కార్మికులకు వెంటనే ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు ఆదివారం చింతకాని మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల స్థాయి విస్తృత సమావేశంలో పొన్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు దీనివల్ల అనేకమంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఉపాధి హామీ పథకం ద్వారా కొలత ప్రకారం కూలీ కాకుండా రోజువారి కూలీ 800 చెల్లించాలని డిమాండ్ చేశారు పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఇటీవల ఖమ్మంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో పాలకులు అనుసరిస్తున్న విధానాలపై వ్యవసాయ కార్మిక సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు వ్యవసాయ కార్మికుల కోసం భవిష్యత్తులో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు నాయకులు ఆలస్యం రవి లింగం కోటేశ్వరరావు తూములూరి సత్యం కిలారి కిరణ్ గోగుల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ముదిగొండ మండలంలో
# లింగాల కమల్ రాజు పర్యటన

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

మొదటిగా గంధసిరి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి గారి ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి హాజరైనారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన దేశబోయిన హసీన్ గారిని పరామర్శించారు. అనంతరం బాణాపురం గ్రామంలో ఇటీవల మరణించిన వత్సవాయి గోపాలరావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 45,500/- రూపాయల చెక్కును వారి కుమారునికి అందజేశారు. అనంతరం చిరుమర్రి గ్రామంలో ప్రముఖ జర్నలిస్ట్ సామినేని మురహరి గారి తల్లిగారు ఇటీవల మరణించడంతో వారి దశదినకర్మ హాజరై వారి చిత్రపటానికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.









# దేశానికో అశ్రులేఖ..
### పుస్తక పరిచయ సభ నేడే..

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట రోడ్డురవాణా సంస్థలో చిరుద్యోగిగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి,ఉద్యోగం చేసుకుంటూనే ఉన్నత విద్యాభ్యాసం చేసి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వలో గ్రూప్-1 అధికారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, అనేక సామాజిక రుగ్మతలపై తన కవితా శరాలను సంధిస్తున్న గౌరవనీయులు,అభ్యుదయవాది తూములూరి వెంకటేశ్వరరావు(టీవీరావు)కి హృదయపూర్వక అభినందనలు. ఆర్టీసీ వర్కర్ మాస పత్రికలో "కామేశం కబుర్లు" తో ఆర్టీసీ ఉద్యోగుల ఈతి బాధలను అలవోకగా ప్రస్తావించి, ఆర్టీసీ కార్మికోద్యమంలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా, ఆర్టీసీ వర్కర్ మాసపత్రిక ఎడిటర్ గా కార్మికోద్యమంలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆడిట్ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, సామాజిక రుగ్మతలపై తన కవితా శరాలను సంధించి,అక్షరాలను లక్షణంగా పేర్చి తూటాలుగా పేల్చి దేశానికో అశ్రులేఖ పేరున పుస్తకంలో అనేక సామాజిక అంశాలపై అద్భుతంగా స్పందించిన అభ్యుదయవాది, సమసమాజ స్వాప్నికుడు, మన ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ తూములూరి వెంకటేశ్వరరావు(టీవీరావు) కలం నుండి జాలువారిన అక్షరాలతో దేశానికో అశ్రులేఖ పేరుతో విడుదలైన పుస్తక పరిచయ కార్యక్రమానికి అభ్యుదయవాదులు అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# గుమ్మ మాణిక్యంకి మదన్ లాల్ నివాళి

(వైరా-కెరటం న్యూస్) :

వైరా మండలం అషణగుర్తి గ్రామంలో గుమ్మ వెంకటేశ్వరరావు భార్య గుమ్మ మాణిక్యం మరణించిన విషయం తెలుసుకుని వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అక్కడికి వెళ్ళి గుమ్మ మాణిక్యం భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పిచారు,అనంతరం గుమ్మ వెంకటేశ్వరరావు ను మదన్ లాల్ పరామర్శించి ఓదర్చరు. నివాళి అర్పించిన వారిలో గుమ్మ రోశయ్య,కందుల ఓంకార్, మాదినేని దుర్గా ప్రసాద్,కొత్తా వెంకటేశ్వర రావు,నల్లబొలు వెంకట రెడ్డి,నల్లమోతు లక్ష్మి నారాయణ,గుమ్మ చిన్న క్రిష్ణా,హరి, రాజీవ్,నరేష్,చారి తదితరులు ఉన్నారు.





# రక్షణజ్యోతి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

నిష్పక్షపాతంగా వార్త కథనాలను అందిస్తూ అద్భుతమైన ప్రచురణ, పేజీ మేకింగ్, పేపర్ క్వాలిటీతో రక్షణ జ్యోతి పత్రిక అప్రతిహాతంగా వెలిగిపోతుందని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్నది జర్నలిస్టులు,పత్రికలు, న్యూస్ ఛానల్సేనని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు.. ఆదివారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రక్షణ జ్యోతి పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించి పత్రిక ఎడిటర్, టియూ డబ్ల్యూజే టి.జే.ఎఫ్. యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావును ప్రత్యేకంగా అభినంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుంచి వార్తా సేకరణ, నిస్పక్షపాత%శీ%గా వార్తలు అందిస్తూ. వస్తున్న రక్షణ జ్యోతి పత్రిక 2014 లో ప్రారంభమై ఇతర పత్రికలతో వార్తలు అందించడంలో పోటీపడుతూ.... క్వాలిటీలో ఏమాత్రం తగ్గకుండా ముందుకుదూసుకుపోతుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే టి.జే.ఎఫ్. జిల్లాప్రధాన కార్యదర్శి చిర్రారవి, జిల్లాఉపాధ్యక్షులు సంతోష చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె జానీపాషా, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి బీక్కి గోపి,ఎలక్ట్రాని మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు పానకాలరావు, నాగేశ్వరరావు, దేవేందర్, రాజ్ కుమార్, శ్రీను, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ యూనియన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా తాజ్ నోత్ వెంకట్ రాథోడ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఖమ్మం నగరానికి చెందిన తాజ్ నోత్ ను ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఇంచార్జి గా నియమితులయ్యారు ఈ మేరకు హైదరాబాద్ లో జరిగిన సమావేశం లో నియామక పత్రాన్ని అందజేసినట్లు వెంకట్ తెలిపారు ఎస్టి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ దేవదాస్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అభివృద్దే లక్షంగా పనిచేస్తానన్నారు.తెలంగాణ రాష్ట్ర గిరిజనులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని వర్గాలు అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు జిల్లా వ్యాప్తంగా గిరిజనులను ఏకతాటిపై తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లాలో గిరిజనుల సమస్యలపై రాజ్యాంగబద్దంగా పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు నునావత్ దేవదాస్ నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఉద్యోగుల కుటుంబాలను వేరు చేసే

# జీవో 317 సవరించాలి..

- తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు

(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

నేడు హైదరాబాద్లో 317 బాధిత ఉద్యోగుల ధర్నాలు పురస్కరించుకొని ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు మరియు ఖమ్మం జిల్లా ఎస్టిఎఫ్ నాయకులను శనివారం సాయంత్రం నుండి ఖమ్మం నగరంలోని ఖానాపురం పోలీస్ స్టేషన్లో నిర్భందించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో దేవరకొండ సైదులు విలేకరులతో మాట్లాడుతూ శాంతియుతంగా మౌన దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా పోలీసులు అరెస్టు



చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 13 జిల్లాల్లో బ్లాక్ చేసిన 317 ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే నిర్వహించాలని ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదన గురవుతున్నారని భర్త ఒకచోట భార్య మరోచోట పిల్లలు ఇంకొక చోట ఉండే పరిస్థితులు ఉద్యోగులకు వచ్చాయని తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యోగులకు ఈ పరిస్థితి దాపురించటం అన్యాయమని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పించుకొని వెంటనే ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్న వారి మాటలను నిలబెట్టుకోవాలని అన్నారు రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు స్వయంగా అసెంబ్లీలో ప్రకటించిన 5,571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి ఈ కౌన్సిలింగ్ లోనే ఎస్జిటి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని, హైకోర్టు తుది తీర్పుకు లోబడి స్కూల్ అసిస్టెంట్ గా అప్గ్రేడ్ చేసిన పదివేల 10 479 పి ఈ టి పండిట్ పోస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న మూడు డి ఎ లను ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు గండు యాదగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మన్సూర్ మరియు జిల్లా నాయకులు బిల్లా సురేష్ బాబు పోతకాని వెంకన్న కరీముల్లా సుధాకర్ రెడ్డి బాలు సత్యనారాయణ డివిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## జిల్లా సోషల్ మీడియా సమావేశంలో పువ్వాళ్ల

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన ము లో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వా ళ్ల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన హాత్ సే హాత్ జోడో కార్యక్రమ మును విజయవంతంచేయాలని,గ్రామ గ్రామాన పార్టీ జెండా ను ఆవిష్కరించి,గడప గడప కు హాత్ సే హాత్ జోడోయాత్ర యొక్క ఉద్దేశాలను,వివరించాలని,సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా సోషల్ మీడియా సమావే శం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల అజయ్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పమ్మి అశోక్, కో-కోఆర్డినేటర్ బండి మాధవరావు,ఖమ్మం నియోజ కవర్గ కోఆర్డినేటర్ ఏలూరి రవి,కో కోఆర్డినేటర్ సాయి,మధిర కో కోఆర్డినేటర్ జహంగీర్,పాలేరు కో కోఆర్డినేటర్ సుదర్శన్,వైరా కో కోఆర్డినేటర్ నర్సింహారావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా లో సోషల్ మీడియా మరింత బలోపేతం చేయాలని,పార్టీ కార్యక్రమాలు పార్టీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాల ని, పార్టీ కి, పార్టీ లో నాయకులకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా సోషల్ మీడియా లో పోస్టులు పెట్టినా



తీవ్ర చర్యలు తీసుకుంటామని జిల్లా అధ్యక్షులు వారికి దిశా నిర్దేశం చేశారు.

# దేశభక్తి కలిగిన సంఘం డివైఎఫ్ఐలో సభ్యులుగా చేరండి

## డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్




(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం త్యాగాలు చేసిన సంఘం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ అని, ఇలాంటి దేశభక్తి కలిగిన సంఘంలో సభ్యులుగా చేరి దేశభక్తిని చాటుకోవాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతీ యువకులకు పిలుపునిచ్చారు. స్థానిక త్రీ టౌన్ ప్రజా సంఘాల ఆఫీసులో డివైఎఫ్ఐ త్రీ టౌన్ అధ్యక్షులు సారంగి పాపారావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని షేక్ బషీరుద్దీన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కర్తార్ సింగ్ శర్మ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, శివ వర్మ అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ లాంటి అనేక స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తి ఏర్పడిన సంఘం డివైఎఫ్ఐ అని ఆ మహనీయుల స్ఫూర్తితో దేశంలో అనేక విచ్ఛిన్నకర ఉద్యమాలు వచ్చినప్పుడు, అస్సాం పంజాబ్ ల లో తీవ్రవాదం ముందుకు వచ్చినప్పుడు ఈ దేశం కోసం దేహాలను అడ్డంగా పెట్టి ప్రాణత్యాగం చేసిన సంఘం డివైఎఫ్ఐ అని సందర్భంగా గుర్తు చేశారు. అందరికీ విద్యా అందరికీ ఉపాధి కావాలని, ఈ దేశంలో నిరుద్యోగులు అందరికీ ఇయర్ క్యాలెండర్ ఏర్పాటు చేయాలని పోరాడి విజయాలు సాధించిన సంఘం డివైఎఫ్ఐ. ఈ దేశంలో అన్ని రాష్ట్రాల్లో నిర్మాణం కలిగిన సంఘం డివైఎఫ్ఐ అని అనేక సమస్యల మీద నిరంతరం పోవడం చేసిన సంఘం డివైఎఫ్ అయిన సందర్భంగా గురి చేశారు. పోరాటాలే కాకుండా యువతీ యువకుల్లో టాలెంట్ బయట తీసుకుని కోసం అనేక కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమాంతరంగా అనేక పండుగలకు, వాళ్లకు జాతీయ నాయకుల వర్ధంతి జయంతులకు ఆటలు పోటీలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న టైం తెలియజేశారు. అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద కార్యక్రమాలు డివైఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన సందర్భంగా గురి చేశారు. దేశభక్తియుతమైన సంఘంలో డివైఎఫ్ఐ సభ్యులుగా చేరి మరింత బలోపేతం చేసి వారి యొక్క దేశభక్తిని చాటుకోవాలని ఆయన యువతీ యువకులకు పిలుపునిచ్చారు. సమావేశంలో త్రీ టౌన్ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు శీలం వీరబాబు, త్రీ టౌన్ నాయకులు ఎర్ర నగేష్, ఎర్ర సాయి, జంగం నగేష్, అనిల్, పాషా, వెంకట్, రాంబాబు, ఎర్ర శివ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్స్ న్యూస్-2023 క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

(ఖమ్మం టౌన్-కెరటం న్యూస్) :

పీపుల్స్ న్యూస్ దినపత్రిక 2023 క్యాలం డర్ ని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న పత్రికలు వాస్తవాన్ని వెలికి తీయాలని, ప్రజా సమస్యల వెల్లడిస్తూ పరిష్కారం చెబుతున్న పత్రికలను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని ఆయన అన్నా రు. ప్రభుత్వ పథకాలను విధివిధానాలను ప్రజ లకు చేరవేయడంలో పీపుల్స్ న్యూస్ దినపత్రిక అన్నివేళలా ముందుంటుందని ఆయన కొని యాడారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మేయ ర్ పులుకోల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజ య్ కుమార్, పీపుల్స్ న్యూస్ ఖమ్మం బ్యూరో చీఫ్ షేక్ మదర్ సాహెబ్, అక్షిత దినపత్రిక ప్రతినిధి షేక్ సయ్యద్ ఖాసీం, ప్రజాబలం పత్రిక ప్రతినిధి దండాల ప్రభాకర్ రెడ్డి, సమ యజ్యోతి పత్రిక ప్రతినిధి నజీర్ పాల్గొన్నారు.